బాజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

కోరుట్ల రూరల్ : కల్లూర్‌లో ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

కోరుట్ల రూరల్, మే 7 : నిజామాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల కోరారు. మంగళవారం మండలంలోని తిమ్మాయిపల్లె, కల్లూరు గ్రామాల్లో ఉపాధి హామీ కూలీల వద్ద బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ప్రచారం నిర్వహించారు. అలాగే మండలంలోని యూసుఫ్‌నగర్ మోహన్‌రావుపేట, చిన్నమెట్‌పల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల ప్రచారం చేశారు. కాంగ్రెస్ అబద్ధాల హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజేష్, ఎంపీపీ తోట నారాయణ, సహకార సంఘ అధ్యక్షుడు బండి భూమన్న, నాయకులు సత్యనారాయణ గౌడ్, మచ్చ చంద్రశేఖర్, దుంపెట రమేశ్, బండ మల్లేశ్ యాదవ్, ధనంజయ్, మారుతి, ముత్తయ్య, రాజనర్సయ్య, పిడుగు దండయ్య, చుక్కారెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీ మాటలు నమ్మి మోసపోవద్దు

ఇబ్రహీంపట్నం : తిమ్మాపూర్ తండాలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల

ఇబ్రహీంపట్నం, మే 7: కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల అన్నారు. మంగళవారం మండలంలోని తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండా, యమాపూర్, ఫకీర్ కొండాపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ మాయమాటలు చెప్పి 6 గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిందన్నారు. ఆధికారంలోకి వచ్చి ఐదు నెలలైనా ఏ ఒక్క హమీ నెరవేర్చలేదన్నారు. ప్రజలు మరోసారి కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోవద్దని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అర్వింద్ ఐదు సంవత్సరాలు నిజామాబాద్ ఎంపీగా ఉండి ఏ గ్రామానికి అయినా ఒక్క రూపాయి తీసుకువచ్చి అభివృద్ధి చేశాడా అని ప్రశ్నించారు. పసుపు బోర్డు పేరుతో రైతులను మోసం చేశాడన్నారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ పాలనలో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి ఆదుకున్నారని చెప్పారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కంఠం భారతి, వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, మండలాధ్యక్షుడు దశరథ్ రెడ్డి, నాయకులు జాజాల జగన్ రావు, కంఠం రమేశ్, గుంటి దేవయ్య, కట్ట ఆంజనేయులు, విజయ్, రంజిత్ రెడ్డి, లక్పత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆరే రైతులకు శ్రీరామ రక్ష

ధాన్యాన్ని పరిశీలిస్తున్న దావ వసంత

జగిత్యాల రూరల్, మే 7 : రైతు బాంధవుడు కేసీఆర్ అని బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఎలాంటి ఇబ్బంది లేకుండా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేశారని జడ్పీ చైర్పర్సన్ దావ వసంత, ఎన్నికల ఇన్‌చార్జి రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి అన్నారు. మంగళవారం జగిత్యాల రూరల్ మండలం తాటిపెల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు చేయాల్సింది పోయి రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తున్నదని అన్నారు. కేసీఆర్ బస్సుయాత్ర వల్లే ప్రభుత్వం దిగివచ్చిందన్నారు. రైతులు పం డించిన వడ్లను సకాలంలో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడ మండలాధ్యక్షుడు బాల ముకుందం, రైతుబంధు సమితి మండల కన్వీనర్ నక్క రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్లు నాడెం రత్నమాల శంకర్, నారాయణ, నాయకులు గంగారెడ్డి, గిరీష్, అంజ న్న, గణేశ్, అభి, రాజు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు మేము సైతం

సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.1.50 లక్ష చెక్కును అందజేస్తున్న ఐఎంఏ జగిత్యాల శాఖ వైద్యులు

జగిత్యాల కలెక్టరేట్, మే 7 : జిల్లా కేంద్రంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు మేము సైతం అంటూ జగిత్యాల పట్టణానికి చెందిన ఐఎంఏ శాఖ రూ.1.50 లక్షల చెక్కును మంగళవారం పోలీసులకు అందజేశారు. జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఐఎంఏ జగిత్యాల శాఖకు చెందిన వైద్యులు ఐపీఎస్ అధికారి శివం ఉపాధ్యాయకు చెక్కును అందజేశారు. ఇక్కడ డీఎస్పీ రఘుచందర్, సీఐ వేణుగోపాల్, ఐఎంఏ జగిత్యాల శాఖ కార్యదర్శి డా.అజయ్‌రెడ్డి, వైద్యులు డా.ఆకుతోట శ్రీనివాస్‌రెడ్డి, డా.నాగరాజు, వైద్యులు, పోలీసు అధికారులు ఉన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం

రాయికల్ మండలం భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2008-09లో చదువుకున్న పూర్వ విద్యార్థులు మంగళవారం ఆత్మీయ సమ్మేళనం ద్వారా కలిశారు. చిన్ననాటి పాఠశాల గుర్తులను జ్ఞాపకం చేసుకొని, గురువులను సన్మానించారు. ఇక్కడ ఉపాధ్యాయులు కోటేశ్వర్ రావు, చీటి భూపతిరావు, జక్కుల రాజేంద్రప్రసాద్, కట్కం మధు, సంజన, బందెల తిరుపతి, తాజా మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, ఉపసర్పంచ్ వేణు, విద్యార్థులున్నారు. -రాయికల్, మే 7

నూతన నియామకం

జగిత్యాల, మే 7 : రాయికల్ మండల అయోధ్య బీఆర్ఎస్ నూతన కార్యవర్గాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రకటించారు. గ్రామాధ్యక్షులుగా బండారి సురేష్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా రాజ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా రవీందర్, కార్యదర్శిగా చొప్పదండి తిరుపతి, బీసీ సెల్ శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా రాజేశ్, తిరుపతిని నియమించారు. ఇక్కడ మండలాధ్యక్షుడు కోల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ జీవన్ రెడ్డి, తదితరులున్నారు.

మోసపూరిత హామీలతో అధికారంలోకి..

- కాంగ్రెస్ హామీలు అమలు కావాలంటే బీఆర్ఎస్ గెలువాలి
- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్
- కొల్వాయి, కండ్లపల్లి అటవీ ప్రాంతాల్లో ఉపాధి కూలీలను కలిసి ఎన్నికల ప్రచారం

సారంగాపూర్: ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

సారంగాపూర్, మే 7 : కాంగ్రెస్ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందని ప్రజలు వాటిని నమ్మి ఓట్లు వేశారని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం బీర్‌పూర్ మండలంలోని కొల్వాయి, కండ్లపల్లి గ్రామాల్లోని అటవీ ప్రాంతాల్లో ఉపాధిహామీ పనుల వద్దకు వెళ్లి సంజయ్ కుమార్ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి ఎకరానికీ రూ.5 వందలు బోనస్ అన్నారు. రైతు కూలీలకు రూ.12వేలు ఇస్తామని హామీ ఇచ్చారని ప్రజలు ఎన్నికల్లో నిలదీయాలని అన్నారు. కేసీఆర్ బస్సుయాత్ర ఫలితంగానే చివరి తడికి నీటిని విడుదల చేయడం, రైతుబంధు ఖాతాల్లో వేయడం ప్రారంభమైందన్నారు. గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి తేడా ఎంత ఉందో మీకు ఇప్పటికైనా అర్థమై ఉంటుందన్నారు. అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్‌తోనే సాధ్యం అవుతుందన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి పనిచేసే పార్టీకే ఓట్లు వేసి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కేడీసీసీబీ డైరెక్టర్ ముప్పాల రాంచందర్‌రావు, మాజీ ఎంపీపీ కొల్ముల రమణ, మండలాధ్యక్షులు నారపాక రమేశ్, ప్రధాన కార్యదర్శి శీలం రమేశ్, యూత్ అధ్యక్షుడు గాజర్ల రాం చంద్రం గౌడ్, నాయకులు నల్ల మైపాల్ రెడ్డి, ఆడెపు రవి, చుంచు నరేందర్, చిక్రం మా రుతి, రంగు మల్లేశం, జక్కుల చంద్రయ్య, అజ్మీరా ప్రభాకర్, ఏసుదాసు, నాయకులు, పాల్గొన్నారు.

మోసం చేసే వారికి బుద్ధిచెప్పాలి

జగిత్యాల, మే 7 : ఎస్సీ వర్గీకరణ చేపట్టకుండా, రిజర్వేషన్లను తొలగిస్తామంటున్న బీజేపీకి మాదిగల ఓట్లను అడిగే నైతిక హక్కు లేదని, మాదిగలకు ఎంపీ టికెట్ కేటాయించకుండా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఓటు ద్వారా మాదిగల శక్తి ఏంటో చూపించాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా ఉన్న బీఆర్ఎస్‌కే ఓటు వేయాలని కోరారు. ఎంఆర్పీఎస్-టీఎస్ జగిత్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి మేడపట్ల చంద్రయ్య అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. అతిథిగా ఎమార్పీఎస్ టీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దుబ్బ శ్రీనివాస్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ, నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాని పిలుపునిచ్చారు. శ్రీనివాస్ మాట్లాడుతూ, బీజేపీ మరోసారి మాదిగలను మోసం చేసే కుట్ర చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో దుబ్బ శ్రీనివాస్, బాలె శంకర్, రాజ్‌కుమార్, బోనగిరి నారాయణ, మేక పవన్, సురేందర్, నక్క లక్ష్మణ్, సునీల్, విష్ణు, వంశీ, తదితరులు ఉన్నారు.

కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి

వెల్గటూర్ : ఎండపల్లిలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న కొప్పుల ఈశ్వర్ కూతురు నందిని, బీఆర్ఎస్ నాయకులు

వెల్గటూర్, మే 7 : పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి లోక్‌సభ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ వెల్గటూర్ మండలం కేంద్రంతోపాటు, జగదేవ్‌పేట, కోటిలింగాలలో కొప్పుల సతీమణి స్నేహలత, ఎండపల్లి మండల కేంద్రంలో కొప్పుల కూతురు నందిని నాయకులతో కలిసి ఉపాధి కూలీల వద్ద ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గతంలో ఈ ప్రాంతానికి ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉండి ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే ప్రజల నమ్మకాన్ని కోల్పోయిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీలింగయ్య, మండలాధ్యక్షులు చల్లూరి రాంచందర్ గౌడ్, సింహాచలం జగన్, గాజుల మల్లేశం, ప్రధాన కార్యదర్శి కుమార్, నాయకులు ఏలేటి కృష్ణారెడ్డి, గూడ రాంరెడ్డి, మారం జలేందర్‌రెడ్డి, గాగిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, గంధ్ర నర్సింగ రావు, వేణు, సత్యం, పెద్దూరి భరత్, గుండా జగదీశ్వర్ గౌడ్, బందెల నర్సయ్య, ఎర్రోళ్ల మహేశ్, గడ్డం తిరుపతి రెడ్డి, కుషనపల్లి రవి, బైకని రవీందర్, మైలారం సతీశ్, మౌనిక, విజయ లక్ష్మి, తదితరులు ఉన్నారు.

పెగడపల్లి , మే 7: వెంగళాయిపేటలో పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా ఆయన కూతురు నందిని, మండల నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామ సమీపంలో ఉపాధి పనుల వద్దకు వెళ్లి, కూలీలతో మాట్లాడి, ఓటు వేయాలని అభ్యర్థించారు. ఇంటింటా తిరుగుతూ, కొప్పుల చేసిన అభివృద్ధిని వివరించారు. ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు లోక మల్లారెడ్డి, బండి వెంకన్న, నాయకులు గోలి సురేందర్‌రెడ్డి, ఉప్పుగండ్ల నరేందర్‌రెడ్డి, కోరుకంటి రాజేశ్వర్‌రావు, సాగి సత్యనారాయణరావు, ఆత్మకూరి చందు, దావుల దేవయ్య, అర్చన, పద్మ, గంగవ్వ, జమున తదితరులున్నారు.

తరుగు పేరుతో అన్యాయం చేస్తున్నరు

- తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేత

తహసీల్దార్ కార్యాలయ అధికారికి వినతి పత్రం అందిస్తున్న రైతులు

రాయికల్, మే 7: వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తరుగు పేరుతో రైతులకు అన్యాయం జరుగుతున్నదని కుమ్మరపల్లి రైతులు పేర్కొన్నారు. రైతుల దగ్గర నుంచి కొనుగోలు కేంద్రాల్లో కొంటున్న వడ్లు తరుగు పేరుతో అన్యాయం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తహసీల్దార్‌కు రైతులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, కుమ్మరిపెల్లి వడ్ల కొనుగోలు కేంద్రంలో తూకంలో ఒక సంచికి 41.100 కిలోల నుంచి 41.200 కిలో గ్రాముల వరకు తూకం వేస్తున్నారన్నారు. ఈ ధాన్యం మిల్లుకు చేరిన తర్వాత వెయిట్ లాస్ పేరుతో క్వింటా లు ఒక్కంటికి, కిలో నుంచి రెండు కిలోల వరకు, కోత విధిస్తున్నారన్నారు. వడ్లు తరుగు విషయమై సొసైటీ అధికారులను సంప్రదించగా మాకు ఎలాంటి సంబంధం లేదని, మీకు ఇష్టం ఉన్న చోట ఫిర్యాదు చేసుకోవచ్చన్నారని తెలిపారు. రైతులకు జరుగుతున్న అన్యాయంపై ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రభుత్వ వైద్యుడిపై సస్పెన్షన్ వేటు

- విధుల్లో అలసత్వంపై ఉన్నతాధికారుల నివేదిక

కోరుట్ల, మే 7: పట్టణంలోని ప్రభుత్వ ఏరియా దవాఖానలో డ్యూటీ డాక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రావణ్‌కుమార్‌పై సస్పెన్షన్ వేటు పడింది. ఈనెల 5న ప్రభుత్వ దవాఖానలో చేరిన నజీబుర్ రహ్మాన్ అనే పేషెంట్‌కు చికిత్స అందించడంలో నిర్లక్ష్యం వహించినట్లు విచారణలో తేలడంతో ప్రభుత్వ డ్యూటీ డాక్టర్‌ను సస్పెండ్ చేస్తూ తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ వైద్యుడి అలసత్వం కారణంగా నజీబుర్ రహ్మాన్ మృతి చెందాడని బంధువుల ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వం ఘటనపై విచారణకు ఆదేశించింది. జిల్లా వైద్యులు బషీర్, రామకృష్ణ నేతృత్వంలో అధికారులు ఘటనపై విచారణ చేపట్టి నివేదికను ఉన్నతాధికారులకు అందజేశారు. డ్యూటీ డాక్టర్‌ను సస్పెండ్ చేస్తూ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారని దవాఖాన సూపరింటెండెంట్ సునీతారాణి తెలిపారు.

అకాల వర్షం.. రైతన్న ఆగం

సారంగాపూర్ : ధాన్యం కేంద్రంలో కుప్పలపై కవర్లు వేసిన రైతులు

సారంగాపూర్, మే 7 : అకాల వర్షంతో రైతన్న ఆగమాగం అయ్యాడు. సారంగాపూర్, బీర్‌పూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం సాయంత్రం అరగంటపాటు భారీగా ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. దీంతో రైతులు ఆందోళన చెందారు. గ్రామ శివారుల్లోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కుప్పలపై కవర్లు ఏర్పాటు కప్పారు. అక్కడక్కడ పైకప్పులు ఎగిరిపోగా, మామిడి తోటల్లో కాయలు నేలరాలాయి. సాయంత్రం 3 నుంచి 7గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది.

కోరుట్ల రూరల్, మే 7 : మండలంలోని ఆయా గ్రామాల్లో ఈదురుగాలులతో మామిడి పంట నేలరాలింది. పైడిమడుగు, మాదాపూర్, చిన్నమెట్‌పల్లి గ్రామాల్లో ఈదురు గాలులకు మామిడి కాయలు రాలడంతో రైతులు నష్టపోయారు. ప్రభుత్వపరంగా ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

కోరుట్ల, మే 7: పట్టణంలో మంగళవారం విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఉన్నతాధికారుల ఆదేశాలతో పట్టణంలో కరెంట్ సరఫరాను నిలిపివేసినట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. సుమారు 3 గంటలపాటు కరెంట్ సరఫరా నిలిచిపోయింది.

మల్లాపూర్, మే 7: మల్లాపూర్-ఖానాపూర్‌ల మధ్య గల రోడ్డుపై చెట్లు విరిగిపడ్డాయి. మామిడికాయలు నేలరాలాయి.

వాటర్ డిస్పెన్సర్ వితరణ

ధర్మపురి, మే 7 : ధర్మపురి మండల కేంద్రానికి చెందిన సామాజిక సేవకుడు రేనికుంట రమేశ్ చొరవతో కరీంనగర్‌కు చెందిన అమెరికాలో ఉంటున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మొక్క నవీన్ గ్రంథాలయానికి వాటర్ డిస్పెన్సర్‌ను అందించాడు. మంగళవారంరూ.8 వేల విలువైన వాటర్ డిస్పెన్సర్‌ను సామాజిక సేవకుడు రమేశ్ ఇన్‌చార్జి లైబ్రేరియన్ కవితకు అందజేశారు.

పసుపు ధర రూ. 16, 016

మెట్‌పల్లి, మే 7: మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌లో మంగళవారం పసుపు ధరలిలా ఉన్నాయి. పసుపు కాడి రకం క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ.16,016, కనిష్ఠంగా రూ. 13,060, గోళ రకానికి క్వింటాల్‌కు రూ.14,300, కనిష్ఠ ధర రూ.13,002, పసుపు చూర గరిష్ఠ ధర రూ.12,018, కనిష్ఠ ధర రూ. 12,012 పలికింది. ఇప్పటివరకు మార్కెట్‌లో 28,206 కింటాళ్ల పసుపు కొనుగోలు జరిగినట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

కాశీ అన్నదాన సత్రానికి రూ.10 లక్షల విరాళం

కోరుట్ల, మే 7: పట్టణానికి చెందిన సంకు సుధాకర్ షష్టిపూర్తిని పురస్కరించుకొని ఆల్ ఇండియా పద్మశాలీ కాశీ అన్నదాన సత్రానికి రూ.10 లక్షల విరాళం అందజేశాడు. హైదరాబాద్‌లోని పద్మశాలీ భవన్‌లో సోమవారం జరిగిన కార్యక్రమంలో సుధాకర్ తల్లిదండ్రులు శాంతబాయి, నారాయణ, ఇతర కుటుంబ సభ్యుల సంస్మరణార్థం చెక్కును సంఘం నాయకులకు అందించారు. ఇక్కడ అఖిల పద్మశాలీ సంఘం ప్రతినిధులు దుశ్యంతల, కాశీనాథం, స్వామి తదితరులున్నారు.

ఈజీఎస్ పనులపై జడ్పీ సీఈవో సమీక్ష

జగిత్యాల రూరల్, మే 7: జగిత్యాల రూరల్ మండంలోని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో జడ్పీ సీఈవో రఘువరన్ మంగళవారం ఈజీఎస్ పనులపై సమీక్ష నిర్వహించారు. ఉపాధిహామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని, నర్సరీల పెంపకంపై దృష్టి సారించాలని, తదితర అంశాలపై సమావేశంలో సమీక్షించారు. ఇక్కడ ఎంపీడీవో రమాదేవి, ఎంపీవో రవిబాబు, పర్యవేక్షకులు గంగాధర్, ఏపీవో గంగలక్ష్మణ్, కార్యదర్శులు ఉన్నారు. అలాగే, పొలాసలో మంగళవారం జడ్పీ సీఈవో రఘువరన్ వన నర్సరీని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఇక్కడ ఎంపీడీవో రమాదేవి, ఏపీవో గంగలక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

వార్డుల్లో బీఆర్ఎస్ విస్తృత ప్రచారం

కోరుట్ల : పట్టణంలోని అంబేద్కర్ నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కోరుట్ల, మే 7: బీఆర్ఎస్ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించాలని పట్టణంలోని పలు వార్డుల్లో బీఆర్ఎస్ శ్రేణులు మంగళవారం ముమ్మరంగా ప్రచారం చేశారు. ఈసందర్భంగా 26వ వార్డులో మున్సిపల్ అధ్యక్షురాలు అన్నం లావణ్య మాట్లాడుతూ, కారు గుర్తుకు ఓటు వేసి ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని పలు వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా తిరుగుతూ ప్రచారం చేశారు. ఇక్కడ నాయకులు భూపెల్లి నగేశ్, కృష్ణంరాజు, నజీమ్, తదితరులున్నారు.

కేసీఆర్‌తోనే అభివృద్ధి

దమ్మన్నపేటలో ఉపాధిహామీ కూలీలతో జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు

మేడిపల్లి, మే 7 : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు అన్నారు. మేడిపల్లి మండలం దమ్మన్నపేటలో మంగళవారం ఉపాధిహామీ కూలీలను కలిశారు. కారు గుర్తుకు ఓటు వేసి కరీంనగర్ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్‌ను భారీ మెజారీటీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ మాజీ సర్పంచ్ కాచర్ల సురేశ్, నాయకులు నలువాల వెంకటేశ్, నలువాల భూమయ్య, ఏనుగు మోహన్‌రెడ్డి, జవ్వాజి శేఖర్, గాజుల రాజరెడ్డి పాల్గొన్నారు.

వినోద్‌కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి

భూషణ్‌రావుపేటలో ఉపాధిహామీ కూలీలకు కరపత్రాన్ని అందజేస్తున్న మార్క్‌ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి

కథలాపూర్, మే 7 : కరీంనగర్ ఎంపీగా బోయినపల్లి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మార్క్‌ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి అన్నారు. కథలాపూర్ మండలం భూషణ్‌రావుపేటలో మంగళవారం ఉపాధిహామీ కూలీలతో ఆయన మాట్లాడారు. కారు గుర్తుకు ఓటు వేసి ప్రశ్నించే గొంతు వినోద్‌కుమార్‌ను పార్లమెంట్‌కు పంపాలని కోరారు. ఇక్కడ నాయకులు, కార్యకర్తలున్నారు.

మోడల్ పోలింగ్ కేంద్రం పరిశీలన

పెగడపల్లి పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎల్పీవో కనకదుర్గ

పెగడపల్లి , మే 7: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఈనెల 13న నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఏర్పా టు చేస్తున్న మహిళా మో డల్ పోలింగ్ కేంద్రాన్ని మంగళవారం డివిజనల్ పంచాయతీ అధికారి కనకదుర్గ పరిశీలించారు. జడ్పీ పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న పోలింగ్ కేంద్రం గదుల్లో విద్యుత్, ఫ్యాన్లు వంటి సౌకర్యాలతో పాటు, సమీపంలో మరుగుదొడ్లు వంటి వసతులను పరిశీలించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వేణుగోపాల్, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో మహేందర్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, కారోబార్ స్వామి ఉన్నారు.

ఎస్సారెస్పీ కాలువలో ట్రాక్టర్ బోల్తా

- ఇద్దరు యువకుల మృతి

రాజేశ్ (ఫైల్)

హైదర్ (ఫైల్)

మల్లాపూర్, మే 7: మల్లాపూర్ మండలం ముత్యంపేట శివారులోని ఎస్సారెస్పీ డీ-29 కాలువలో ఓ ట్రాక్టర్ బోల్తా పడగా, ఇద్దరు యువకులు మృతి చెందారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ముత్యంపేట గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ గొండ రాజేశ్ (25), హుస్సేన్‌నగర్‌కు చెందిన షేక్ హైదర్ (18) మట్టిని తరలిస్తున్నారు. ఈ క్రమంలో ముత్యంపేట శివారులో ఎస్సారెస్పీ కాలువ వద్ద అదుపుతప్పిన ట్రాక్టర్ పక్కన ఎస్సారెస్పీ కాలువలో పడింది. దీంతో ట్రాక్టర్‌పై ఉన్న యువకులు ఇంజన్ కింది భాగంలో ఇరుక్కోవడంతో తీవ్రంగా గాయపడ్డారు. కింది భాగంలో యువకులు ఇరుక్కొవడంతో ఇద్దరు యువకులకు తీవ్రగాయాలై అక్కడిక్కడే మృతి చెందారు. స్థానికులు క్షతగాత్రులను బయటకు తీశారు. ఎస్ఐ కిరణ్‌కుమార్ పరిశీలించి కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఇద్దరి మృతితో ముత్యంపేట, హుస్సేన్‌నగర్ గ్రామాల్లో విషాదచాయలు నెలకొన్నాయి. మృతుడు హైమద్ తల్లి హుస్సేన్‌బీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

అబద్ధాల కోరు.. సీఎం రేవంత్

- ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి

మల్లాపూర్/కోరుట్ల రూరల్ మే 7: అబద్ధాల కోరు.. అవినీతిపరుడు... ఓటుకు నోటు కేసులో నిందితుడు సీఎం రేవంత్ రెడ్డి అని ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి అన్నారు. మంగళవారం మల్లాపూర్ మండలంలోని సాతారం, కోరుట్ల మండలంలోని పైడుమడుగు గ్రామాల్లో నిజామాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో కాంగ్రెస్ పాలన అవినీతికి మారుపేరుగా నిలిచి